
2లో

# డబుల్ బెడ్రూం ఇళ్ల పెండింగ్ పనులు పూర్తి చేయాలి








# సమస్యల నిలయంగా జోగిపేట ఏరియా ఆసుపత్రి

- డాక్టర్ల కొరత, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో రోగుల ఇబ్బందులు
- జోగిపేట ఏరియా ఆసుపత్రికి 32 శాంక్షన్ పోస్టులు ఉన్నా.. అందుబాటులో 22 మంది డాక్టర్లే
- ఉన్న డాక్టర్లు కూడా సరిగా విధులకు హాజరుకాని వైనం
- మంత్రి ఆకస్మిక తనిఖీలో బయటపడ్డ డాక్టర్ల నిర్లక్ష్యం
- మంత్రి పూర్తిస్థాయి రిపోర్టు కోరడంతో చర్యలకు దిగిన జిల్లా వైద్య యంత్రాంగం
- డాక్టర్ల పనితీరుపై మంగళవారం జోగిపేట ఏరియా ఆసుపత్రిలో డిసిహెచ్ఎస్ సమీక్ష
- విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందిపై వెంటనే చర్యలు
- ప్రభుత్వ సిబ్బంది 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని కోరుతూ నోటీసులు
- పూర్తి వివరాలతో పై అధికారులకు, కమీషనర్ కు నివేదిక పంపుతాం
- మంగళవారం జోగిపేట ఏరియా ఆసుపత్రి సందర్శించిన సందర్భంగా డిసిఎచ్ఎస్ డాక్టర్ షరీఫ్

2లో

# ఘనంగా తెలంగాణ బాపు జన్మదిన వేడుకలు

**పోరాటల గడ్డపై ఉద్భవించిన వీర పుత్రుడు.. స్వరాష్ట్ర సాధనలో అలుపెరుగనిపోరాటం చేసిన ఉద్యమ వీరుడు .. తెలంగాణ అస్తిత్వ శిఖరం .. ఉద్యమ కెరటం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు .. అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో**

**అల్లాదుర్గం ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రధాత, ప్రజలు మెచ్చిన గొప్ప నాయకుడు తెలంగాణ బాపు బిఆర్ఎస్ ,అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు చిల్వేర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తెలంగాణ కలను నిజం చేసి తెలంగాణ ప్రజలు మెచ్చిన గొప్ప పోరాట యోధుడు, ప్రజా నాయకుడు కెసిఆర్ అని, కేసీఆర్ అనే మూడు అక్షరాలు జై తెలంగాణ యుద్ధ నినాదం, దశాబ్దాల ఆకాంక్షల ప్రతిధ్వని, తెలంగాణ ఆత్మగౌరవ గర్జన. కేసీఆర్ అంటే.. ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం, తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్య సూర్యోదయం. కేసీఆర్ ఒక ఉద్యమం, ఒక విజన్, యుగ ప్రభంజనం. యావత్ తెలంగాణను ఏక తాటిపై నడిపి, ఉద్యమం పుట్టించి, ఆ ఉద్యమాన్ని రాష్ట్ర ఆవిర్భావంగా తీర్చిదిద్దిన దృఢసంకల్పం. మీ అడుగులు ఆత్మగౌరవ పోరాటానికి దారులు చూపాయి. కేసీఆర్ ఆలోచనలు అణగారిన గుండెలకు ఆత్మబలాన్ని అందించాయి. కేసీఆర్ వ్యూహాలు ఆధిపత్య శక్తుల కుట్రల్ని పటాపంచలు చేశాయి.కెసిఆర్ పట్టుదల, పరిణతి, నిబద్ధత, నిర్భీతి



తరతరాల వివక్షా విద్రోహాల నుంచి తెలంగాణను విముక్తి చేశాయి. ప్రతి తరానికి ఒక టార్చ్‌బేరర్ ఉంటారు...కానీ తెలంగాణకే టార్చ్ బేరర్ మన కేసీఆర్. ఉద్యమనిర్మాతగా ప్రగతి ప్రదాతగా దేశచరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించుకున్న మీ జన్మదినం తెలంగాణ ప్రజలకు పర్వదినం... మీరు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని, జాతికి మీ నాయకత్వం మరిన్ని దశాబ్దాలు దిశా నిదర్శనం చేయాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. తెలంగాణ ప్రజలకు ఎనలేని విశ్వాసం, ఎనలేని ప్రేరణ అయిన ప్రియతమ నేత కేసీఆర్ గారికి మరొకసారి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు. రాష్ట్రాన్ని , 10 ఏళ్లు అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలిపిన మహా నేత అని కొనియాడారు. ఇంకా ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రవీందర్, బాల్ రాజు,చంద్రప్ప మురళి, యేసు నర్సింలు యాదయ్య, దుర్గయ్య, పాపయ్య అశోక్ ,చంద్రయ్య సత్తయ్య, చెన్నయ్య యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బల్దియా అభివృద్ధికి కృషి చేయండి

మంగళవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మున్సిపల్ చైర్మన్ కాసుగు రాధిక భూపతి రాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి శాలువా, పూల మాలలవేసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. హన్మంతరావు మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కొత్త పాలకవర్గానికి తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. తమ గెలుపులో హన్మంతరావు మార్గదర్శకం ఉందని, ఇందుకు చైర్మన్ దంపతులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

మెదక్ (ప్రజాజ్యోతి )



## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి.... అడిషనల్ కలెక్టర్ మాధురి

సంగారెడ్డి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ మాధురి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో ఎలాంటి తప్పిదాలు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేయాలన్నారు. బిఎల్ఓ లు మ్యాపింగ్ ప్రక్రియకు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈఆర్ఓలు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి, వేగంగా పూర్తయ్యేలా సహకరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు, బిఎల్ వో లు అంకితభావంతో పనిచేసేలా సంబంధిత మండలాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, డీఎం సివిల్ సప్లై అంబాదాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల ఆలయ ప్రాంగణంలో పోయిన మొబైల్ లభ్యం బాధితునికి అందించిన సిఐ జార్జ్

మెదక్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 17: ఏడుపాయల వన దుర్గ మాత ఆలయ ప్రాంగణంలో సదాశివపేట మండలం నాసాన్ పల్లి గ్రామానికి చెందిన రాములు అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఎంత వెతికినా దొరకకపోవడంతో ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను ఆశ్రయించి ఫిర్యాదు నమోదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించగా మంగళవారం ఉదయం ఆ మొబైల్ ఫోన్ లభ్యమైంది. అనంతరం రాములును పిలిపించి, మెదక్ రూరల్ సీఐ జార్జ్ మరియు డిసిఆర్బి ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి చేతుల మీదుగా మొబైల్‌ను అప్పగించారు. ఎస్సై మురళి ఉన్నారు.



# సమస్యల నిలయంగా జోగిపేట ఏరియా ఆసుపత్రి

**అందోలు, ఫిబ్రవరి17, (ప్రజాజ్యోతి):** అందోలు-జోగిపేట ప్రాంతంలో గల ఏకైక ఏరియా ఆసుపత్రి సమస్యలకు నిలయంగా విరాజిల్లుతోంది. డాక్టర్ల కొరతతో కొట్టు మిట్టాడుతూ అందీ అందని వైద్యంతో రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో పలుమార్లు ఫిర్యాదులు వెలువడుతున్నా వైద్యుల తీరు మారక పోవడంతో స్వయంగా మంత్రి జోగిపేట ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ తనిఖీలో డాక్టర్ల నిర్లక్ష్యం, రోగుల ఇబ్బందులు, సిబ్బంది పనితీరులో అలసత్వం వంటి సమస్యలు ప్రస్తావనకు రాగా మంత్రి దామోదర వెంటనే స్పందిస్తూ ఆసుపత్రి నిర్వహణలో జరుగుతున్న లోటుపాట్లు, రోగులకు అందుతున్న వైద్య సేవలు వంటి అంశాలపై పూర్తిస్థాయి నివేదిక పంపించాలంటూ డిసిహెచ్ఎస్ ను ఫోన్లో వారిస్తూ వివరణ కోరారు. మంత్రి సూచనల మేరకు వెంటనే చర్యలకు ఉపక్రమించిన జిల్లా యంత్రాంగం జోగిపేట ఏరియా ఆసుపత్రిని మంగళవారం సందర్శించి సమస్యలు క్రోడీకరిస్తూ పరిస్థితి నివేదించడానికి పూనుకున్నారు. జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయకర్త డాక్టర్ షరీఫ్ తనిఖీ ఏరియా ఆసుపత్రి తనిఖీ లో భాగంగా రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రి లో అందుతున్న సేవలపై సమీక్షించారు. ఆసుపత్రిలో జరుగుతున్న లోటుపాట్లపై, రోగుల అసౌకర్యాలపై, డాక్టర్ల పనితీరుపై 24 గంటల్లో పూర్తి నివేదిక తయారుచేసి కమిషనర్ కు సంబంధిత మంత్రికి పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గురించి పాత్రికేయులకు సమాధానాలు ఇస్తూ.. జోగిపేట ఏరియా ఆసుపత్రికి 32 సాంక్షన్ పోస్టులు ఉన్నా కేవలం 22 మంది డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, అందులో 10 మంది రెగ్యులర్ డాక్టర్లు ఉండగా, ఇద్దరు కాంట్రాక్టు విధానం లో పనిచేస్తున్నారని, మరో 10 మందిని వర్క్ ఆర్డర్స్ బేసిస్ మీద వైద్య సేవల కోసం పిలిపిస్తున్నామన్నారు.

**ప్రభుత్వ అంబులెన్స్ లో పట్నం పోతే పైసలు ఇవ్వాల్సిందే..**

ప్రభుత్వ అంబులెన్స్ లో జోగిపేట నుండి సంగారెడ్డి వెళ్లాలంటే కనీసం డీజిల్ కోసం రూ.1000, డ్రైవర్ బత్తా రూ.200 ఇవ్వాల్సిందేనని ఏరియా ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్న స్థానిక ప్రజలు డిసిహెచ్ఎస్ కు మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం రోగుల కుటుంబీకులు హాస్పిటల్ లో అందుతున్న వైద్యం తో తాము సంతోషంగా లేమని వైద్యులు సకాలంలో స్పందించడం లేదని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పట్నం వెళ్లాల్సి వస్తే ఆ ప్రభుత్వ అంబులెన్స్ కోసం డబ్బులు చెల్లించాల్సి వస్తుందని వాపోయారు. ఉచిత వైద్యమని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే డబ్బులు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై డిసిహెచ్ఎస్ షరీఫ్ వెంటనే స్పందిస్తూ.. జోగిపేట ఏరియా ఆసుపత్రిలో గత కొంతకాలంగా కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న డ్రైవర్ ను పిలిచి వివరాలు అడగగా.. పట్నం వెళ్లాలంటే పైసలు తీసుకుంటున్న మాట వాస్తవమేనని, గత కొన్నేళ్లుగా ఇదే విధానం కొనసాగుతోందని, ఈ తంతు అంతా ఆసుపత్రి సూపరిండెంట్ కు తెలిసే జరుగుతుందని అంబులెన్స్ డ్రైవర్ మొహమాటం లేకుండా జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయకర్త డాక్టర్ షరీఫ్ ముందే తేల్చి చెప్పారు. పైగా జోగిపేట ఒక్క ఆసుపత్రిలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా కూడా ఇదే విధానం కొనసాగుతోందని అన్నాడు. అంబులెన్స్ డ్రైవర్ మాటలకు అవాక్కైన డిసిహెచ్ఎస్ డాక్టర్ షరీఫ్ డ్రైవర్ ను వారిస్తూ.. ఈ విధానం పూర్తిగా తప్పు అని ప్రభుత్వ అంబులెన్స్ లో రోగుల ప్రయాణం పూర్తిగా ఉచితం అని స్పష్టం చేశారు. ఈ అంశంపై ఆసుపత్రి సూపరింటెంట్ 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని కోరుతానని, ఈ వ్యవహారంలో దోషులుగా తేలిన ఎవరినీ ఉపేక్షించేది లేదని తెలిసి చెప్పారు.

**అరకొర వసతులు రోగుల ఇబ్బందులు**

మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రిలో చేరిన రోగులు వారి సంబంధిత కుటుంబీకులు డాక్టర్ షరీఫ్ కు ఆసుపత్రిలో అరకొర వసతుల గురించి వివరించారు. సరైన వసతులు లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, టాయిలెట్లు సరిగా లేవని, మోడ్రన్ టాయిలెట్లు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వైద్యం కోసం విధుల్లో ఉన్న డాక్టర్లను సంప్రదిస్తే చికాకు పడుతున్నారని సరిగా తమతో వ్యవహరించడం లేదని అన్నారు. డాక్టర్ షరీఫ్ స్పందిస్తూ వీలైనంత త్వరగా ఆసుపత్రిలో మోడ్రన్ టాయిలెట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. రోగులకు అసౌకర్యం కలగకుండా మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు.

# డబుల్ బెడ్రూం ఇళ్ల పెండింగ్ పనులు పూర్తి చేయాలి

నర్సాపూర్ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) పట్టణ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో మిగిలిపోయిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఆర్డీవో మైపాల్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ మరియు హౌసింగ్ డిఈలతో కలిసి పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇళ్ల నిర్మాణంలో ఉన్న చిన్నచిన్న లోపాలను, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి నివాస యోగ్యంగా మార్చాలని సూచించారు. అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిరుపేదలైన అర్హులకే ఇళ్లు అందేలా చూడాలని స్పష్టం చేశారు.

**అధికారుల సమన్వయం** ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని, ఇందులో ఎలాంటి జాప్యం జరగకూడదని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ వెంట హౌసింగ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతికి తావులేకుండా సుపరిపాలన కోసం పని చేయాలి

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 17: అవినీతికి తావు లేకుండా సుపరిపాలన కోసం పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నూతన ట్రైనీ గ్రూప్ వన్ అధికారులకు పిలుపునిచ్చారు.



మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నూతన ట్రైనీ గ్రూప్ వన్ అధికారుల తో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. ట్రైనీ అధికారులు శిక్షణ అనంతరం ఉద్యోగ బాధ్యతల లో అవినీతికి తావులేకుండా సుపరిపాలన అందించాలని, పారదర్శకంగా, జవాబుదారిగా ఉద్యోగం చేసినపుడే ప్రజల్లో గుర్తింపు వస్తుందన్నారు. దేశంలో గ్రామీణ వ్యవస్థ చాలా పెద్దదని ,గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్నారు. సేవల్లో తమ చుట్టూ ఉన్న వనరులను ఉపయోగించు కోవాలన్నారు. ఉద్యోగ సేవల్లో టెక్నాలజీని కూడా ఉపయోగించాల న్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ తరలి వెళ్లిన గీత కార్మికులు

అల్లాదుర్గం ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) కల్లుగీత కార్మికుల సమస్యల కోసం ప్రభుత్వం బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని కోరుతూ ఇంద్ర పార్క్ వద్ద నిర్వహిస్తున్న బహిరంగ సభకు మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గీత కార్మికులు తో పాటు ఆయా గ్రామాల కార్మికులు భారీగా తరలి వెళ్లారు. జిల్లా ఉపాధ్యక్షులు సాయ గౌడ్, కృష్ణ గౌడ్, సత్యనారాయణ గౌడ్ ఉన్నారు.

| స్ప్రేయర్/పిచికారి యంత్రములు | | | | |
|---|---|---|---|---|
| కంపెనీ | యంత్రము | పూర్తి ధర | సబ్సిడీ | రైతు చెల్లించవలసినది |
| హోండా | పెట్రోల్ పంపు | 23,900 | 10,000 | 13,900 |
| హోండా | బ్యాటరీ పంపు | 4,210 | 1,000 | 3,210 |
| స్వయం శక్తితో నడిచే యంత్రములు | | | | |
| కంపెనీ | యంత్రము | పూర్తి ధర | సబ్సిడీ | రైతు చెల్లించవలసినది |
| అగ్రిమెట్ | పవర్ వీడర్ | 61,870 | 30,935 | 30,925 |
| హోండా | బ్రష్ కట్టర్ | 34,900 | 17,000 | 17,000 |
| వి ఎస్ టి టిల్లర్స్ | పవర్ టిల్లర్ | 243,750 | 120,000 | 123,750 |

| యంత్ర పరికరాలపై సబ్సిడీ 2025-26 వ్యవసాయ శాఖ | | | | |
|---|---|---|---|---|
| ట్రాక్టర్ తో నడిచే యంత్రాలు | | | | |
| కంపెనీ | యంత్రము | పూర్తి ధర | సబ్సిడీ | రైతు చెల్లించవలసినది |
| శక్తిమాన్ | రోటోవేటర్ 36 బ్లేడ్లు | 127,500 | 46,000 | 81,500 |
| శక్తిమాన్ | రోటోవేటర్ 42 బ్లేడ్లు | 1,34,060 | 50,000 | 84,060 |
| రెడ్ లాండ్స్ | గడ్డి కట్టే యంత్రము ( స్ట్రా బేలర్) | 328,120 | 1,64,060 | 164,060 |
| సాయి తిరుమల ఇంజనీరింగ్ వర్క్స్ గుమ్మడిదల | కల్టివేటర్ 9 టైన్ | 37,970 | 18,985 | 18,985 |
| సాయి తిరుమల ఇంజనీరింగ్ వర్క్స్ గుమ్మడిదల | కల్టివేటర్ 11 టైన్ | 45,470 | 22,735 | 22,735 |

## రాయితీపై వ్యవసాయ పనిముట్లు.. దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం

### వ్యవసాయ అధికారిని దీపిక

నర్సాపూర్ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను పెంచి, రైతులకు సాగు భారతాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2025,26 ఆర్థిక సంవత్సరానికి గానూ రాయితీపై వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలను అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నర్సాపూర్ మండల వ్యవసాయ అధికారిణి దీపిక తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. మండలంలోని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ఎస్సీ, ఎస్టీ మరియు జనరల్ కేటగిరీ రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు. 1 లక్ష లోపు విలువైన పరికరాల కోసం కనీసం ఒక ఎకరం లోపు భూమి ఉండాలని, 1 లక్ష పైన విలువైన యంత్రాల కోసం ఖచ్చితంగా ఒక ఎకరం కంటే ఎక్కువ భూమి కలిగి ఉండాలన్నారు. బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్, డిస్క్ హ్యారో, కల్టివేటర్లు, కేజ్ వీల్స్, బండ్ ఫార్మర్, పవర్ వీడర్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్లు మరియు స్ట్రా బేలర్స్ వంటి అత్యాధునిక పరికరాలను రాయితీపై అందించనున్నారు. దరఖాస్తు చేసుకున్న రైతుల నుంచి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మండల స్థాయిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఏఓ తెలియజేశారు.

## బ్యూటీ అండ్ వెల్నెస్' శిక్షణ లో విద్యార్థులు

హేవెలిఘనపూర్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 17 హేవెలిఘనపూర్ మండల పరిధి లో ని కూచినపల్లి ఉన్నత పాఠశాల లో పి ఎం శ్రీ పథకం కింద 9వ తరగతి విద్యార్థుల కు బ్యూటీ అండ్ వెల్నెస్ కోర్స్ లను డి ఈ ఓ విజయ ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు వృత్తి విద్య కోర్సులపై శ్రద్ధ వహించి సొంతంగా ఉపాధి పొందేలా ఎదగాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధుమోహన్, ఉపాధ్యాలు పాల్గొన్నారు. విద్యార్థుల ఉజ్వలా భవిష్యత్తుకు ఇటువంటి కోర్సులు ఎంతో దోహదపడ్తాయని అధికారులు పేర్కొన్నారు.



# కవులకు కళాకారులకు మెట్టినిల్లు మెదక్ జిల్లా





**సమాజాన్ని జాగ్రత్తపరిచేవి కలలు**

**జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు.**

**తెలంగాణ సంస్కృతిక సారథి ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు భక్తులను అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు**

**డిపి ఆర్ ఓ రామచంద్ర రాజు**

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గ అమ్మవారి జాతర వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు మూడు రోజులు పాటు ఆహూతు లను అలరించాయని జిల్లా పౌర సంబంధాల అధికారి రాజు స్పష్టం చేశారు. జాతర ఉత్సవాలు ఎంతో వైభవం గా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగాయి. జాతర సందర్భంగా నిర్వహించిన సంస్కృతి క కార్యక్రమాలు భక్తులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయన్నారు . స్థానిక కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, జానపద గీతాలు, కొలాటం వంటి సంప్రదాయ కళారూపాలు ప్రేక్షకుల మదిని ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా యువతుల బృందం ప్రదర్శించిన సంప్రదా య నృత్యం అందరినీ ఆకర్షించిం ది. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ప్రశంసలు అందుకు న్నాయి. జాతర ప్రాంగణంలో భక్తులతో కిటకిటలాడుతూ ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. నిర్వాహకులు కళాకారులకు దేవాలయం ఈ ఓ రమేష్ నేతృ త్వంలో సన్మానాలు నిర్వహించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ. నేటి సమాజాన్ని జాగ్రత్త పరిచేవి కలలని కవులు కళాకారుల కు మెట్టినిల్లు మెదక్ జిల్లా అని ఇలాంటి కార్యక్రమాలు భక్తి, సంస్కృతిని పరిరక్షిం చడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని కొనియాడారు. సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళలకు ఉందని అన్నారు.మంచి నైపుణ్యం గల ,కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారని, వారు చేసే సాంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి కనువిందు చేస్తాయని చెప్పారు తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వం విశేష ఆదరణ కలిగిస్తుందని అన్నారు.జాతర ఉత్సవాలు భక్తి, సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయని తెలిపారు. జిల్లా పాలనా యంత్రాంగం తరపున భద్రతా చర్యలు, తాగునీటి సదుపాయం, పారిశుధ్య ఏర్పాట్లు సమర్థంగా చేపట్టినట్లు భక్తుల నుండి ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు. అనంతరం కళాకారులను డీపీ ఆర్ ఓ, ఆలయ ఈఓ రమేష్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, నిర్వాహకులు అజయ్, మధుసూదన్ రెడ్డి, శంకర్ పంతులు లు కళాకారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడుపాయలలో భద్రత కట్టుదిట్టం

**బందోబస్తును పరిశీలించిన**

**జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్**





మెదక్ ఏడుపాయల (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 17: ఏడుపాయల వన దుర్గ మాత జాతర సందర్భంగా మూడవ రోజు మంగళవారం కొనసాగుతున్న పోలీస్ బందోబస్తును మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పరిశీలించారు. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టంగానిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టిన చర్యలను ఆయన పరిశీ లించారు.అనవసర రద్దీ ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే పోలీస్ సిబ్బంది మరియు అధికారు ల కోసం ఏర్పాటు చేసిన భోజన శాలను పరిశీలించి, భోజనం నాణ్యంగా మరియు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆలయ ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న మిషన్ భగీరథ సిబ్బందితో మాట్లాడి, తాగునీటి సరఫరా తదితర ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. జాతర పూర్తయ్యే వరకు భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలని అదనపు ఎస్పీ స్పష్టం చేశారు.అయన వెంట మెదక్ డి ఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ జార్జ్, తదితరులు ఉన్నారు.



## కొల్చారంలో ఘనంగా అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు

కొల్చారం (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 17 తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన కొల్చారంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం నాడు బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత నాయకుడు కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు భగవంతుని ఆశీర్వాదంతో కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరెంటు రాజా గౌడ్, దుర్గా ప్రసాద్ గౌడ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎండుగుల కృష్ణ, నేరెళ్ల సత్యనారాయణ,నాయకులు కొరంపల్లి గోపి, చింతల కృష్ణ, శ్రీధర్, గడ్డం యాదగిరి, ఎర్రోళ్ల శ్రీనివాస్, మంగలి సిద్ధూ, పాండ్ర శ్రీనివాస్, ఎం.సత్యనారాయణ, పాండ్ర వెంకటేశం,బొల్లి షేకులు, దోమకొండ సత్యం, సిహెచ్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు......**



పెద్ద శంకరంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 17: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల పరిధిలోని శంకరంపేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ నివాసంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెడుతూ ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించేందుకు కేసిఆర్ తన ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు అని బాపు కేసీఆర్ అని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ టౌన్ అధ్యక్షుడు రాఘవులు మాజీ ఎంపిటిసి పోరా అధ్యక్షులు దత్తు మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ అంజయ్య అంబటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్ తినిపించుకుంటూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఘటంగారి ఈశ్వరప్ప మాట్లాడుతూ.. తెలంగాణ శిల్పి కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ విధానంలో ఎన్నో విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకొచ్చారు . కెసిఆర్ తెచ్చిన పథకాలు తెలంగాణ ఉన్నంతవరకు ఆ పథకాలు ప్రజల గుండెల్లో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహమ్మద్ కరీం, కలాలి రాజు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు కంకర విట్టల్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సాయి, ఘటంగారి వీరప్ప , శాపోద్దీన్, చీలపల్లి గంగయ్య,గడ్డం శంకరయ్య, కొటంగారి అనంత్, కంకర రాజు,కాసాల కృష్ణ ,కంకర రవి, కంకర కృష్ణ, కంకర సంగయ్య,కంకర ఆంజనేయులు, కంకర మహేష్, కంకర సంగమేష్, పందిముక్కల వీరయ్య,కాసాల బాగయ్య,కుమ్మరి విట్టల్ మందాపురం కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ దళపతి జన్మదిన వేడుకలు- జోష్‌లో గులాబీ శ్రేణులు

## మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినో త్సవాన్ని పురస్కరించుకొని వెల్దుర్తి పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, కేసీఆర్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్రను స్మరించుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కర్త, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుడు కేసీఆర్ అంటూ నాయకులు కొనియాడారు.జై తెలంగాణ నినాదాలతో వెల్దుర్తి పట్టణం మార్మోగింది.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం మాత్రమే కాదు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహా నాయకుడు కేసీఆర్, సాగునీటి ప్రాజెక్టులు, రైతు సంక్షేమ పథకాలు, పల్లె,పట్టణాల అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శం అని,కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఆర్థికంగా బలోపేతమై, సంక్షేమ రాష్ట్రంగా ఎదిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి వర్గానికీ చేరువైన పాలన అందించిన నాయకుడిగా కేసీఆర్ చరిత్రలో నిలిచి పోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంచ భూపాల్ రెడ్డి,పార్టీ మండల ఉపాధ్యక్షులు శాకాహారం శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి17మండల కేంద్రమైన కౌడిపల్లిలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ సి డి సి మాజీ చైర్మన్ దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు .స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాదించేందుకు కెసిఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడని అన్నారు. కెసిఆర్‌ని జాతిపిత అంటే కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక పోవడం విడ్డూరమన్నారు. యావత్ తెలంగాణ ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత తెలంగాణ జాతిపిత కాదా అని ప్రశ్నించారు.ప్రత్యేక రాష్ట్రంగా మారిన తెలంగాణను అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి కేసీఆర్ ఎన్నో మంచి మంచి పథకాలను ప్రవేశపెట్టి బంగారు తెలంగాణ గా మార్చిన గొప్ప నేత అని కొనియాడారు అలాంటి నేత ఆయురారోగ్యాలతో పది కాలాలపాటు బాగుండాలని భగవంతుని కోరుకున్నట్లు చెప్పారు. ఇప్పటికి ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను నిలబెట్టుకోలేక ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం ప్రారంభమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా యువత నాయకులు , బాన్సువాడ మైపాల్ రెడ్డి, అల్మాయపేట ఎల్లం .కుమ్మరి సతీష్ . కొండల్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, సర్పంచులు ,రవి యాదవ్ , బాకీ సుమలత, శివానందరెడ్డి, శ్రీనివాస్ పి బాలకృష్ణ నాయిని సత్యం గౌడ్, కుత్బుద్దీన్ యువ నాయకులు పోల నవీన్ కుమార్ ,మంగళపర్తి సందీప్ కుమార్ ,మాజీ సర్పంచులు తాటి నర్సింలు ఉపసర్పంచులు బెస్త అనిల్ కుమార్, తాటి ఆంజనేయులు, గాదే సత్యనారాయణ, సోషల్ మీడియా రవి సాగర్ , నాయిని మహేష్ గౌడ్ , గాదే మల్లేశం, నాయకులు సంతోష్ గౌడ్ , తాటి శేకులు , యాదుల్ ,మర్రి శ్రీనివాస్ ,పోచయ్య , వెంకన్న, సుధాకర్, మంత్రి యాదగిరి వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు కొండంత అండ

నారాయణఖేడ్ పిబ్రవరి 17( ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా మనూరు మండలం లోని కమలాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాదయ్య సతీమణి పెంటమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చేందర్ నారాయణఖేడ్ పట్టణంలోని అమృత ఆసుపత్రిలో వారిని పరామర్శించరు. అండగ ఉంటానని తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగ ఉండాలన్నారు. ఈ సందర్భంగ జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుల్లపు మచ్చేందర్ ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యం కల్పిస్తూ అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.....మాలాంటి నిరుపేద కుటుంబాలకు గుల్లపు మచ్చేందర్ సేవలు కొండంత అండగ ఉంటునాయని, మీకు మీసేవలకు ఎప్పుడు మర్చిపోలేమన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,నాయకులు సందీప్, నారాయణఖేడ్ మున్సిపల్ నాయకులు శ్రీకాంత్,నమిల్ల హన్మండ్లు ముదిరాజ్ పాల్గొన్నారు.

## పోలేరమ్మ బోనాల శివసత్తుల నృత్య విన్యాసాల మధ్య ఊరేగింపు..

కల్హే ర్. 17.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండల కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా రెండో రోజు పోలేరమ్మ బోనాల పండుగను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. పోతరాజుల నృత్య విన్యాసాలు శివశక్తుల నృత్యాలు యువతి యువకుల కేరింతల నడుమ . సకల సబండవర్గాలకు చల్లగాఉంచు అమ్మ పోలేరమ్మ దీవించు శరణం శరణం పోలేరమ్మ శరణం అంటూ భక్తులు ఆనంద పర్వశాలతో అమ్మను కోల్చుకున్నారు. భద్రప్ప స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. నలుమూల గ్రామాల నుంచి తండోపతండాలుగా వచ్చిన ప్రజలు పోలేరమ్మ యొక్క దీవెనలు పొందారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ యంత్రాంగం మరియు భద్రప్ప స్వామి నిర్వాహకులు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి స్థానిక గ్రామ సర్పంచ్ కోడి గంగారం ఉపసర్పంచ్. పెరుమాళ్ళ మహేష్. వార్డు సభ్యులు.మాజీ కాంగ్రెస్ సర్పంచ్ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బూరుగుళ్ల పోచయ్య. ఎం. శ్రీనివాస్ గౌడ్. పి. వెంకటరెడ్డి.స్థానిక యువకులు యువతు యువ బృందం ప్రజలు తదితరులు పోలేరమ్మ ఊరేగింపులో పాల్గొని అమ్మ ఆశీర్వాదం పొందారు



## నామమాత్రంగా సాగిన 15వ సామాజిక తనిఖీ ప్రజా దర్బార్

**25 వేల రికవరీ -- డబుల్ జాబ్ కార్డులపై అధికారుల స్పష్టం.**

**సర్పంచుల గైర్హాజరు చర్చనీయాంశం.**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 15వ సామాజిక తనిఖీ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఈ. బాలరాజ్ అధ్యక్షత వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులు, సామాజిక తనిఖీ సిబ్బంది పాల్గొని ఉపాధి హామీ పనులపై విస్తృతంగా చర్చించారు.

**డబుల్ జాబ్ కార్డుల వల్లే రికవరీ**

ఉపాధి హామీ పథకంలో డబుల్ జాబ్ కార్డులు ఉన్న కారణంగా ?25 వేల రికవరీ చేసినట్లు డీఆర్డీఏ అధికారులు వెల్లడించారు. మాస్టర్ రోల్ వివరాలు, గ్రామాలలో చేపట్టిన పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

**తప్పులు పునరావృతం కాకూడదని హెచ్చరిక**

ఎక్కడైనా లోపాలు తలెత్తితే మళ్లీ అలాంటి తప్పులు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. భవిష్యత్తులో పారదర్శకంగా పనులు నిర్వహించాలని సూచించారు.



**సర్పంచుల గైర్హాజరు చర్చనీయాంశం**

ఈ కార్యక్రమానికి చాలా మంది సర్పంచులు హాజరు కాలేదు. నాలుగైదు మంది సర్పంచులను మినహాయిస్తే మిగతా వారంతా హాజరు కాలేదు. ప్రజా దర్బార్ వంటి కీలక సమావేశానికి సర్పంచులు రాకపోవడం మండలంలో చర్చ నీ అంశమైంది ఎప్పటిలాగే సామాజికతనికి ప్రజాదర్బార్ కార్యక్రమం సాదాసీదాగా జరిగింది ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏపీ డి పూజ. సహాయ విజిలెన్స్ అధికారి ఎస్ నాగేశ్వరరావు. ఎంపీడీవో సౌమ్యశ్రీ . ఏపీఓ వీరప్ప సామాజిక తనిఖీ ఎస్ఆర్పి ముత్తయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలి

### ఎంఈఓ లక్ష్మణ్




**అల్లాదుర్గం ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మంగళవారం నాడు కళాశాల వార్షికోత్సవము తో పాటు, క్రీడా దినోత్సవం, ద్వితీయ సంవత్సరము విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు., ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి కె లక్ష్మణ్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఆత్మ విశ్వాసం, దృఢ సంకల్పం తో ముందుకు సాగాలని తెలిపారు. నాకు రాదు అనే ఆత్మ నున్యతా భావంతో ఏ పని చేసిన జీవితంలో విలువైన సమయాన్ని కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని, వాళ్ళ లక్ష్యసాధనలో అకుంటిత దీక్షతో సాధన చేస్తే విజయం సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ తుకారం మాట్లాడుతూ కళాశాల లో గల సౌకర్యలను గురించి వివరించి రాబోయే వార్షిక పరీక్షలలో ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు వచ్చేలా పరీక్షలు రాయాలని కళాశాలకు , తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా . క్రీడాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థి కౌన్సిలర్ నరసింహారెడ్డి, అధ్యాపకులు శ్యామ్ రావు, రవికుమార్, రవీందర్ ,శివకుమార్, డాక్టర్ దత్తు ,శంకర్, స్రవంతి, ప్రవీణ్ కుమార్ , తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారునికి సన్మానం

**యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ నుండి అంతర్జాతీయ స్థాయికి,,,,,**

**సన్మానించిన మై భారత్ మేర యువ భారత్ కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి,,,,**




రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 17,,,, మై భారత్ యువ భారత్ క్రీడల అభివృద్ధి యువజన అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన నిజాంపేట రామాయంపేటఉమ్మడి మండలానికి చెందిన అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారుడు అంకిత్ నాయక్ యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ అకాడమీ ద్వారా సన్మాన కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి చేతుల మీదుగా ఆయనకు శాలువ కప్పి మెమోటా అందించడం జరిగింది. ఈ సందర్భంగా యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా క్రీడలకు ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చేసే ఈ సంస్థ ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఫుట్బాల్ క్రీడాకారులు చేరుకోవడం తమ శ్రమకు ఫలితం అని ఆయన అన్నారు ఇది ఎంతో సంతోషకరమైన సన్నివేశమని ఆయన తెలిపారు. అంకిత నాయక్ అనేక ఫుట్బాల్ క్లబ్బుల్లో పాడేమీ కాకుండా జాతీయ స్థాయికి ఎన్నిక కావడం భూటాన్ నేపాల్ దేశాల్లో అండర్ 16 లో అంతర్జాతీయ ఆడం జరిగిందని తెలిపారు. అతనికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు .ముందు ముందు కావాల్సిన సౌకర్యాలు అందిస్తామని ఆయన తెలిపారు.

# వైభవంగా రథోత్సవం

## సల్లంగా చూడమ్మ వన దుర్గమ్మా... మూడవ రోజు కిక్కిరిసిన ఏడుపాయల

## ఆలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. మూడవ రోజు వైభవంగా రథోత్సవం




**మెదక్ ప్రతినిధి ప్రజా జ్యోతి :**
దుర్గమ్మ మమ్మల్ని సల్లంగా చూడమ్మా అంటూ భక్తులు వనదుర్గమాతను వేడుకున్నారు. ఏడుపా యల జాతరలో మూడవ రోజైన మంగళవారం కూడా భక్తులు దర్శనం కోసం ఉదయం నుంచి అధిక సంఖ్యలో తరలిరావడంతో భక్తజనంతో దారులన్ని నిండుకున్నాయి. రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతీ స్వామి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా దేవ స్థానం అర్చకులు పూర్ణకుంభంతో స్వామివారిని స్వాగతం పలికారు. ఉదయం సుమారు 10 గంటల నుంచి భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. జాతరలో తొలి రెండు రోజులు రద్దీ ఎక్కువగా ఉంటుందన్న భావించిన భక్తులతోపాటు పరిసర ప్రాంతాల వారు మూడవ రోజు ఏడుపాయలకు వచ్చారు. నది పాయలలో చెక్డ్యాం లలో జల్లు స్నానపు ఘట్టాల వద్ద వైభవంగా రథోత్సవం

మెదక్ ప్రతినిధి ప్రజా జ్యోతి : దుర్గమ్మ మమ్మల్ని సల్లంగా చూడమ్మా అంటూ భక్తులు వనదుర్గమాతను వేడుకున్నారు. ఏడుపా యల జాతరలో మూడవ రోజైన సోమవారం కూడా భక్తులు దర్శనం కోసం ఉదయం నుంచి అధిక సంఖ్యలో తరలిరావడంతో భక్తజనంతో దారులన్ని నిండుకున్నాయి. రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతీ స్వామి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా దేవ స్థానం అర్చకులు పూర్ణకుంభంతో స్వామివారిని స్వాగతం పలికారు. ఉదయం సుమారు 10 గంటల నుంచి భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. జాతరలో తొలి రెండు రోజులు రద్దీ ఎక్కువగా ఉంటుందన్న భావించిన భక్తులతోపాటు పరిసర ప్రాంతాల వారు మూడవ రోజు వైభవంగా రథోత్సవం

మెదక్ ప్రతినిధి( ప్రజా జ్యోతి) : దుర్గమ్మ మమ్మల్ని సల్లంగా చూడమ్మా అంటూ భక్తులు వనదుర్గమాతను వేడుకున్నారు. ఏడుపా యల జాతరలో మూడవ రోజైన మంగళవారం కూడా భక్తులు దర్శనం కోసం ఉదయం నుంచి అధిక సంఖ్యలో తరలిరావడంతో భక్తజనంతో దారులన్ని నిండుకున్నాయి. రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతీ స్వామి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా దేవ స్థానం అర్చకులు పూర్ణకుంభంతో స్వామివారిని స్వాగతం పలికారు. ఉదయం సుమారు 10 గంటల నుంచి భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. జాతరలో తొలి రెండు రోజులు రద్దీ ఎక్కువగా ఉంటుందన్న భావించిన భక్తులతోపాటు పరిసర ప్రాంతాల వారు మూడవ రోజు ఏడుపాయలకు వచ్చారు. నది పాయలలో చెక్ డ్యామ్ లలో జల్లు స్నానపు ఘట్టాల వద్ద స్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. శివరాత్రికి ముందే కుటుంబ సమేతంగా ఏడుపాయలకు వచ్చిన వారందరు మంగళ వారం తిరుగు ప్రయాణమయ్యారు . నది పాయలలో చెక్ డ్యామ్ లలో జల్లు స్నానపు ఘట్టాల వద్ద స్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. శివరాత్రికి ముందే కుటుంబ సమేతంగా ఏడుపాయలకు వచ్చిన వారందరు మంగళవారం తిరుగు ప్రయాణమయ్యారు.ఏ ఎస్పీ అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. శివరాత్రికి ముందే కుటుంబ సమేతంగా ఏడుపాయలకు వచ్చిన వారందరు మంగళవారం తిరుగు ప్రయాణమయ్యారు.రూరల్ సిఐ జార్జ్, జిల్లా ఇంటలిజెన్స్ సీఐ రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.